# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

"హాల్లో! రేయ్ శీనుగా... నేన్రా వెంకట్."

"హాల్లో వెంకట్... ఎక్కడ్నుంచిరా?" అన్నాను ఆశ్చర్యంగా.

"మా ఇంటి నుంచే.. ఏం చెర్లపల్లి నుంచి అనుకున్నావా?.. పది నిమిషాల్లో ఇక్కడుండాలి.." ఫోన్ పెట్టేశాడు వెంకటిగాడు.

పదిహేనేళ్ల క్రితమే వాడికి గాంధీజీ కన్నా జార్జ్ వాషింగ్టన్ మీద ప్రేమ ఎక్కువై (అదేనండీ.. రూపాయి కన్నా డాలర్ మిన్న అనుకుని) అమెరికా వెళ్లిపోయి... డాక్టర్‌గా సెటిలయ్యాడు. ఆయుష్షు స్కోరు ముప్పై ఎనిమిదికి చేరాక ఇంకా ఒంటికొమ్ము శొంఠిగాడిలాగే ఉండిపోయాడు. ప్రతీ ఏడాది తిరుపతి వెంకన్న దర్శనానికి మాత్రం ఖచ్చితంగా వస్తాడు.

## కొండచిలువ

-మోర్తల ప్రభాకర్‌రెడ్డి



మూడు కిలోమీటర్ల దూరాన్ని.. ముప్పై సందుగొందుల గుండా ప్రయాణించి గంట తర్వాత వాడి ముందున్నాను.

ఓ క్షణం వాడు నన్ను పోల్చుకోలేదు. మంగోలియన్ ఈడియట్‌లా బ్లాంక్‌గా చూస్తూ నిలుచున్నాడు.

దాంతో నేనే కనికరించి అమావాస్య చంద్రుడిలా ఉన్న నా మొహం నుంచి మసిలా పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించగానే వెంకటిగాడు "రేయ్ శీను".." అంటూ ఎప్పటిలాగా సూమో రెజ్లర్‌లా వాటేసుకుని, రంగులరాట్నంలా నాలుగు రౌండ్లు గిరగిరా తిప్పి .. "బాగున్నావురా?" అంటూ క్రాష్ ల్యాండింగ్ చేశాడు.. (చిన్నప్పుడు వాడు సీనియర్ ఎన్.టి.ఆర్. అభిమాని - అదీ సంగతి)

సర్ది సవరించుకుంటూ నేను లేచాను. నా కళ్లల్లో నీళ్లు చూసి వాడు చలించిపోయాడు

"ఛ..ఎంట్రా.. ఇంకా ఎందుకా కన్నీళ్లు... నేనొచ్చేశాగా" అంటూ కళ్లు తుడవబోయాడు.

వాడి చేతులు విసిరికొట్టాడు. "ఏడిసావ్.. ఇవి ఆ కన్నీళ్లు కాదు.. పొల్యూషన్ నీళ్లు.. దాని పుణ్యమా అని మేం రోజూ కార్చే రక్తకన్నీరు" అన్నాను డ్రెమటిక్‌గా.

"పెళ్లిచూపులకని వచ్చా.. అర్జెంటుగా మనం సనత్‌నగర్..." అన్నాడు సిగ్గులాటిదేదో పడుతూ.

సనత్‌నగర్ అనగానే గతుక్కుమన్నాను.... అతి దారుణమైన, భయానక ట్రాఫిక్‌జామ్‌లకి ఆ రూట్ ప్రసిద్ధి..

ఒకపక్క వెంకట్‌గాడు కూడా ఇంత కాలానికి పెళ్లి ఊబిలో పడబోతున్నాడనే వార్త రాక్షసానందం కలిగిస్తున్నా.. ఆ రూట్‌లో ప్రయాణం అందేనే వొణుకు పుడుతోంది.. అయినా తప్పదు.

పావుగంట తర్వాత వెంకట్ ముస్తాబై ఫెళ-ఫెళలాడుతూ వచ్చాడు.

నా స్కూటర్ చూసి మొహం చిట్లించి "అదేంటి నీకు కారు లేదా?" అన్నాడు.. నీకు సిగ్గు లేదా? అన్నంత తేలిగ్గా. నా స్కూటర్‌ని అదేదో ప్రపంచపు పదో వింత అయినట్టు చూస్తూ నిలబడ్డాడు.

"కారులేదు.. కారంటే నాకు ఎక్కడ్నుంచో ఏదో కారుద్ది" అన్నాను చిరాగ్గా స్కూటర్ స్టార్ట్ చేస్తూ.

"సర్లే స్కూటర్ మీదే వెళదాం" అన్నాడు వాడు నాకేదో వరం ఇస్తున్నట్టు.

అరఫర్లాంగు దూరం వెళ్లామో లేదో వాడు ఆస్థమా పేషెంటులా ఆయాస పడుతూ గుడ్లు తేలేయసాగాడు.

ఊహించినట్టుగానే ట్రాఫిక్ జామ్‌లో చిక్కడిపోయాం. సముద్రంలో నీటి బొట్టులా ఉన్నాం.

రోజూ యుద్ధం చేసే నాకే దుర్భరంగా ఉండక్కడి స్థితి. రణగొణధ్వనులూ... పొగ.. విషవాయువులూ... దుమ్మూ.. ధూళి...!!

పొల్యూషన్ ఎఫెక్ట్‌కి వెంకట్‌గాడు తట్టుకోలేక, పిల్లల్నెత్తుకుపోయే వాడిలా కర్చీఫ్ ముక్కుకి అడ్డంగా కట్టుకున్నాడు.

సునామి దెబ్బకి యావత్ కుటుంబాన్ని కోల్పోయి మిగిలిన అనాథలా ధారాపాతంగా కళ్లనీళ్లు కార్చసాగాడు.

మాకు కాస్త దూరంలో ఓ అంబులెన్స్ ఉంది. అకస్మాత్తుగా లోపలెవరో గొడవ పడుతున్నట్లు వినిపించింది. ఆ వెంటనే విసురుగా తలుపులు తెరుచుకుని ఇద్దరాడవాళ్లు.. ముగ్గురు మగాళ్లు దిగి రిథమిక్‌గా గుండెలు బాదుకుంటూ లోకల్ టాక్స్‌లు అదనంలా ఏడుపులూ.. పెడబొబ్బలూ మొదలెట్టారు.

"గుండెనొప్పి అంటే ఎందుకైనా మంచిదని యాంబులెన్స్ ఎక్కించినం.. నడుసుకుంట బోయినా నా పెనిమిటీ బిచాయిస్తుండే! ఇప్పుడు నేనేం జేతు బగవంతా?" అంటూ దేవుడ్ని తదుపరి ప్రోగ్రాం గురించి ఎంక్వయిరీ చేయసాగింది.

"నాయినకు వాహనగండం ఉన్నట్టుగా పంతులు ఎప్పుడో జెప్పిండు గానీ గిట్లపోతడని కలలోబి సోచాయించలే" అని శవం తాలూకు కొడుకు వెక్కిళ్లు పెట్టసాగాడు.

"గిదంతా ఈ పాగల్‌గాళ్లు జెయ్యబట్టినందుకయ్యింది. గల్లేల పొంటి తీస్కపోండ్రని ఒక్క తీరే జెప్పినా ఇనకుంట పెద్ద తీస్‌మార్ ఖాన్ గాళ్ల లెక్క, మెయిన్ రోడ్డు మీదికి తీస్కొచ్చిండ్రు" అని, బిత్తరచూపులు చూస్తూ నిలబడ్డ అంబులెన్స్ డ్రైవర్‌ని. మిగిలిన అసిస్టెంట్స్‌ని నాలుగు బాదారు అందరూ కలిసి.


ఎందరికో ప్రాణదానం చేయడంలో ముఖ్యపాత్ర వహించిన వాళ్లు, జీవితంలో మొదటిసారి తమ ప్రాణరక్షణకై అంబులెన్స్‌లోకి దూకి తాత్కాలికంగా ప్రాణాలు రక్షించుకున్నారు.

మన దేశ శాంతిభద్రతల స్థితిలా వెంకట్‌గాడి పరిస్థితి అంతకంతకూ క్షీణిం



## సరికొత్త టాబు

టాబు ఈమధ్యనే 37వ ఏట ప్రవేశించింది. వయసు పెరుగుతున్న కొద్దీ తన గ్లామర్‌ని కూడా పెంచుకుంటూ వెళ్తున్న టాబు ఉత్తమ నటిగా కూడా ఇటీవల కాలంలో నేమ్‌సేక్, చీనీకమ్ లాంటి సినిమాల్లో తన టాలెంట్ నిరూపించుకుంది. హిందీలో దాదాపు యాభైకి పైగా సినిమాల్లో నటించి, తెలుగు తమిళ చిత్రాల్లో కూడా అడపాదడపా పాత్రల్ని పోషిస్తోంది. ఆమె తాజా తెలుగు చిత్రం 'ఇదీ సంగతి' ఆమెకి కొత్త గుర్తింపుని తెచ్చిపెడుతుందని సినీజనాలు అంటున్నారు. అయితే మనం ఈ సినిమాలో సరికొత్త టాబుని చూడవచ్చునన్నమాట.



చసాగింది.

ఏ క్షణంలోనైనా ట్రాఫిక్ రణరంగంలో వీరమరణం పొందబోయే తుపాకీ లేని జవాన్‌లా ఉన్నాడు.

గబగబా అంబులెన్స్ తలుపులు బాదాను.

గత అనుభవం దృష్ట్యా లోపలున్న వాళ్లు.. ఛస్తే తలుపుతీసి మరో పాపం మూటగట్టుకోలేమన్నారు.

ఐదు నిమిషాల్లో అంబులెన్స్‌లోకి మా వాడ్ని చేర్చకపోతే తప్పనిసరిగా మార్చ్యురీ వాన్‌లోకి వాడ్ని చేర్చడం ఖాయమని... ఫ్లారెన్స్ నైటింగేల్, మదర్ థెరిసా మొదలగు వాళ్ల స్థాయిలో వాళ్లు కూడా కీర్తి గడించవచ్చని టెంప్ట్ చేసి ఎంతగానో బ్రతిమాలగా వాళ్ల వెంకట్‌గాడ్ని లటుక్కున లోపలికి లాక్కుని చటుక్కున తలుపులేసుకున్నారు.

ఆ రకంగా వెంకట్‌గాడి వంశవృక్షాన్ని తాత్కాలికంగా కాపాడాను.

అరగంట తర్వాత వాడు కాస్త తేరుకున్నా, ఇంకా కస్తూరిపెల్లిలా గుడ్లు మిట కరించి బిత్తరచూపులు చూడ్డం మాత్రం మానలేదు.

మరో గంట గడిచింది... నాలుగడుగులా ఎనిమిది అంగుళాలు ముందుకు జరిగాం.

ఆ మాత్రానికే చాలాసుంది సంతోషంగా చప్పట్లు కొడుతూ, ఈలలు వేయసాగారు.

ముందు వరసలో ఉన్న కొందరు ట్రాఫిక్ పోలీసులకి పూలమాలలు వేసి 'లాల్ సలాం' చేశారు.. 'తీట' ఎక్కువైన మరికొంతమంది పూనకం వచ్చినట్లు బస్‌టాప్‌ల మీద భాంగ్రా డ్యాన్స్ చేయసాగారు.

ఈమధ్య కాలంలో ఇంత వేగంగా ట్రాఫిక్ జరగడంతో ఇది కొత్త రికార్డ్ అని నేను అడక్కుండానే నాలో జ్ఞానజ్యోతి వెలిగించాడు ఓ పెద్దాయన.

ప్రక్కనున్న ఆటోలోంచి ఓ స్త్రీ పడుతున్న పురిటినొప్పుల మూలుగులూ, అరుపులూ స్టీరియో లెవెల్లో వినిపించసాగాయి.

"అమ్మాలారా - అయ్యాలారా.. మీలో ఎవ్వరైనా డాక్టర్‌గానీ, నర్స్‌గానీ ఉంటే దయచేసి ముందుకు రాగలరు" అంటూ ఎనౌన్స్‌మెంట్ చేశాడో పరోపకారి పాపన్న.

కాసేపటికి, టీబీ పేషెంట్‌లా.. టంగ్ క్లీనర్‌లా వొంగిపోయిన ఓ ఎముకల పోగు వచ్చి తను నర్స్‌ని అని అనుమానంగా చెప్పింది..

మామూలుగా అయితే ఎం చావుబ్రతుకుల స్థితిలో ఉన్నా, ఆఖరికి ఐదు లక్షలిస్తామన్నా ఎవ్వరూ ఆమె పనిచేసే ఆసుపత్రికి వెళ్లే సాహసం చేయరు.

సతీసక్కుబాయి మార్కు సినిమాలు ఎక్కువగా చూసే అలవాటున్న ఆడం గులు కొందరు కళ్లనీళ్ల పర్యంతమవుతూ నాలుగు చీరెలు ఆటో చుట్టూ దడిగా కట్టారు.

మరికొన్ని మూలుగులు.. కేకల తర్వాత 'సినిమా' రిలీజయింది.

డాంబర్ ముద్దలా ఉన్న ఓ పసిగుడ్డు సైరన్‌లా ఏడవసాగాడు.

డాంబరు డ్రమ్‌లా ఉన్న ఆ పసిగుడ్డు తండ్రి భార్యేదో కోహినూర్ వజ్రాన్ని కన్నట్టు వాళ్ల పిల్లాడ్ని అందరికీ చూపించి, ఆనందం ఎక్కువై వాళ్లావిడ బదులు నర్స్‌ని ముద్దుపెట్టుకుని, అందుకు బదులుగా చెప్పుదెబ్బలు తిన్నాడు.

ఎవ్వరూ అడక్కపోయినా ఓ శాస్త్రిగారు కాసేపు గాల్లో ఏవో లెక్కలేసి ఆ పసివాడ్ని తీక్షణంగా చూసి 'ట్రాఫిక్ రాముడు' అని నామకరణం చేశాడు.

ఇంతలో ఓ పన్నెండేళ్ల సిసింద్రీ చిట్టిబాబు చొరవగా "ఏంసార్.. కాఫీ.. టిఫెన్..మీల్స్.. ఏమైనా ఆర్డర్ ఇస్తారా?" అంటూ ఓ పుస్తకం, పెన్నూ తీశాడు.

"టిఫెన్.. మీల్సటగాడిదగుడ్డేం కాదూ.? సమయం.. సందర్భం లేకుండా ఏవిటోయ్ నీ ఎదవసోద" చిరాగ్గా అన్నాను.

అప్పుడా కుర్రాడు నన్ను జాలిగా చూసి, ఏసుక్రీస్తులా దయగా నవ్వాడు. నా అజ్ఞానానికి వేదాంతిలా నిట్టూర్చి, "మీరీ రూట్‌కి కొత్తలాగుంది.... పోనీ మీరెక్కడికెళ్లాలో చెప్పండి..." అన్నాడు.

"ఏంటి? ఏం జరిగింది..." అన్నాను [illegible]

"ఇకనేం? మిర్చీ బజ్జీ ... అలవాటు ప్రకారం... చెప్పు పోయిన ఎనిమిదింటికి గానీ చేరుకోలేరు..." అంటూ వెళ్లిపోయాడు.

తలుపుల్లో [illegible] "అమ్మయ్య!" అన్నాను [illegible] తలొంచుకుని.

వెంకట్‌గాడు కాస్త తేరుకున్నట్టున్నాడు.

ఇంతకు ముందున్న ప్రశాంతత [illegible] భూతంలా కనిపిస్తున్నాడు.

"కాఫీ ఏమైనా దొరుకుతుందా?" కిటికీ బైటికి తలపెట్టి నంగిగా అన్నాడతను.

"ఉండు చెబుతా" అంటూనే వాడి స్థితికి జాలిపడి పక్కనున్న గుండు గురవయ్యతో, మావాడన్న మాటే అన్నాను.

హోటల్‌లో సర్వర్‌లా అతను "రెండు కాఫీ అయ్!" అని తన వెనకున్న అతనికి చెప్పాడు.

## పిల్లలు నడుపుతున్న స్కూలు

జర్మనీలో ఫ్రైబర్గ్ అనే ఊళ్లో 18 సంవత్సరాల వయస్సులో ఉన్న స్కూలు పిల్లలు తమ టీచర్లు సరిగ్గా చదువు చెప్పకపోవడంవల్లనే తమకి బాగా మార్కులు రావడంలేదని వాళ్లమీద మండిపడి తాము చందాలు



వేసుకుని ఒక సంస్థాన్ని స్థాపించారు. ఆ డబ్బుతో గదులు అద్దెకు తీసుకుని పదిమంది [illegible] ప్రైవేటు టీచర్లను నియమించుకుని వాళ్ల శిక్షణలో చక్కగా చదువుకుంటున్నారట.

-విమలారామం



కాసేపట్లో అదో వేదమంత్రంలా ఒకర్నుంచి మరొకరి ద్వారా ప్రయాణించి 'గమ్యం' చేరింది. బోడి కాఫీ ఎప్పుడొస్తుందో.. ఏమో, అని నేననుకోక ముందే కరెంటు తీగలకి తాడుతో వ్రేలాడుతూ టార్జాన్‌లా కాఫీకుర్రాడు దిగిపోయాడు.

ముందుకూ - వెనుకకూ ఊగుతూ.. జర్కులిస్తూ..ఓ ఆటోడ్రైవర్ అసభ్యంగా తనకు సైగలు చేస్తున్నాడని అమ్మడు అనగానే.... ఆమె గురించి మరెంతో ఘోరంగా కామెంట్స్ చేస్తున్న కొందరు ఆటోవాడ్ని ఉతికి ఆరేసే ప్రోగాంకి శ్రీకారం చుట్టారు.

ఆటోవాడు శోకదండాలు పెడుతూ తన ఆటో ఆగిపోయినందుకు.. స్టార్ట్ చేయడానికి తనలా ముందుకు వొంగి జర్కులిచ్చానని ఫ్రీ డెమోన్‌స్ట్రేషన్ చేశాక, తమ పొరపాటుకి హి..హి..హి.. అని వెర్రినవ్వులు నవ్వసాగారు అంతా.

సడన్‌గా మైక్‌లో అరుపులు... "రండి బాబు రండి.. బుధవారం ఆఫీసుకెళ్లాలనుకునేవారు.. మా పుష్పక్ బస్‌ని ఎక్కండి.. అని ఒకరు అరుస్తే సోమవారం తంచనుగా పదిన్నరకే ఆఫీసు చేరుస్తాం.. మా వాయుదూత సూ మీ సేవలో'' అంటూ మరెవరో గొంతు చించుకోసాగారు.

రాత్రి పదింటికి నేను వెంకట్ మీల్స్ చేశాం.

ఇంతలో జుట్టు పోలీగాడొకడు వచ్చి.. నన్నూ.. వెంకట్‌ని గమనిస్తూ నిలబడ్డాడు.

నాకు చిరాకేసి వాడ్నేదో అనబోతుంటే దగ్గరికి జరిగి.. కన్నుకొడుతూ.. "ఏం సార్.. మాంచి గుంటుంది.. ఏర్పాటు చేయమంటారా..'' అన్నాడు గుసగుసలుగా.

"ఎందుకు? పడటానికా?'' అని ఆగాను.

నాకు ఓ క్షణం దిమ్మతిరిగిపోయింది.

"ఏవిటీ ఇలాంటి స్థితిలోనూ..'' అంటూ అప్రయత్నంగా ఆగిపోయాను ఆశ్చర్యంగా.

"మా మెటాడోర్ వ్యాన్‌లు ఈ రూట్ పొడవునా ఉన్నా.. మూడో కంటికి తెలియదు. డాక్టర్ సర్టిఫైడ్.. ఫ్రెష్ కాలేజ్ సరుకు..'' అంటూ వాడేదో చెబుతున్నా.. నేను వినకుండా వాడ్ని తరిమేశాను..

ఇంతలో పంజగుట్టా చౌరస్తాకి చేరాం. రాత్రి రెండు కావొస్తుంది.. అప్రయత్నంగా.. పొల్యూషన్ ఘాటు ఎక్కువైనట్టు తెలుస్తోంది.

చాలామంది గాగుల్స్.. ఆక్సిజన్ మాస్కులు తొడుక్కో సాగారు. వెంకట్‌గాడు కోమాలోకి జారుకునేట్టు ఉన్నాడు. ఏం చెయ్యడానికి పాలుపోలేదు.

ఇంతలో ఓ కుర్రాడు మాస్కులు అద్దెకిస్తూ కనిపిస్తే రెండు తీసుకున్నాను.

డబ్బు కక్కుర్తి వెధవలు కొందరు మాస్కులు పెట్టుకోలేదు. ఐదు నిమిషాలు కాకముందే డజనుమంది కాసేపు మూలిగి తర్వాత సీలిగి పరుచుకుపడిపోయారు.

అది గమనించి, ఓ ఫాదర్ భరోసా ఆ వార్త పోలీసులకి చేరేశాడు. పది నిమిషాలు తర్వాత ఓ హెలికాప్టర్ వచ్చింది. ఆ పడిపోయిన వాళ్లందర్నీ గడ్డిమోపులా కట్టారు. మోపుగాల్లోకి లేచింది.

కొత్తరకం గబ్బిలాల్లా వేళాడుతున్న వాళ్లతో హెలికాప్టర్ తూర్పుదిక్కుకి దూసుకుపోయింది.

ఎప్పుడు నిద్రలోకి జారుకున్నామో తెలియదు.

***

"జరగండి.. జరగండి..''. ఎవరో అరుస్తుంటే మెళకువ వచ్చింది. కొందరు షేవింగ్.. మరికొందరు హెయిర్‌కట్టింగ్ చేసుకుంటూ కనిపించారు..

ఇంతలో.. వెంకట్‌గాడు చూడాల్సిన అమ్మాయి, బ్యూటీ పార్లర్‌కి వెళ్లి తను కూడా ఏదో ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుందని.. వెంకట్ ఫాదర్ ఫోన్ చేశాడు.

మిగతా కథ టూకీగా చెప్పాలంటే... మర్నాడు సాయంత్రానికి.. అటునించి అమ్మాయి. ఇటునించి.నేనూ.. వెంకట్‌గాడు ఎయిర్‌పోర్ట్ చేరుకున్నాం. అప్పటికే వెంకట్‌గాడి... సూట్‌కేస్, వగైరాలతో వెంకట్‌గాడి ఫ్యామిలీ అక్కడ అసహనంగా ఎదురుచూస్తున్నారు.

పది నిమిషాల్లో పెళ్లిచూపులు ముగిశాయి.

ఆ అమ్మాయికి వెంకట్.. వెంకట్‌గాడికి అయిష్టంగానే ఆ అమ్మాయి నచ్చింది.

ముహూర్తాలు అర్థరాత్రి గానీ.. ఏదైనా కర్ఫ్యూ రోజునగానీ పెట్టుకోమని వాడు హడావుడిగా ప్లేన్ ఎక్కాడు.

కొండచిలువలా మండకోడిగా కదులుతూ నోటచిక్కిన ప్రాణిని క్షణం క్షణం చుట్టేస్తూ.. ఊపిరాడకుండా చేసి ప్రాణాలు హరించే.. ట్రాఫిక్ జామ్ కోరల్లో మరోసారి చిక్కుకోడానికి విరక్తిగా బయలుదేరాను.

★



## నిజమేనా!

నిర్మాత, దర్శకుడు ఆదిత్యా చోప్రాతో వచ్చే ఫిబ్రవరిలో పెళ్లని వార్తల్లోకి వచ్చిన రాణీ ముఖర్జీ ఆ విషయమై నోరు మెదపలేదు. అలాగే ఇటీవల ఓ స్థలాన్ని కొన్న ఆమె బోల్డంత డబ్బు పోగొట్టుకుని మోసపోయిందని కూడా వార్తలొచ్చాయి. ఇలా వార్తల్లోకి వస్తున్న రాణీ ముఖర్జీ లేటెస్టుగా మరో వార్తతో పాపులర్ అవుతోంది. అదేంటంటే- హాలీవుడ్ సినిమాలో చాన్స్! త్వరలోనే ఆమె ఓ ఇంగ్లీషు సినిమాలో నటించబోతోందని బాలీవుడ్‌లో చెప్పుకుంటున్నారు. ఇదెంతవరకు నిజమో కాలమే చెప్పాలి.

